జగన్ బాటలోనే మిగిలిన రాష్ట్రాలు

ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు


నరసాపురం: వలవలవారి వీధి 7వ వార్డు వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


పోడూరు: మట్టపర్రులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు అనుకరిస్తున్నాయని, వారి వారి ఎన్నికల మేనిఫెస్టోల్లో మన రాష్ట్ర పథకాలను చేరుస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణంలోని వలవలవారి వీధి 7వ సచివాలయం వద్ద 9,13,14 వార్డులకు సంబంధించి నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసిన చరిత్రలో గతంలో ఏ నాయకుడికి లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు , కౌన్సిలర్లు వైకేఎస్, కస్తూరి ఇందిరాదేవి, బర్రి జయరాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, నాయకులు విరగినీడి వెంకన్న, గోరు సత్తిబాబు, సిరం దుర్గరాజు, కొప్పినీడి శివాజీ, ఆబోతు అర్జున్‌కుమార్ పాల్గొన్నారు.

పేదవర్గాలు ఆర్థికంగా ఎదగాలి

నరసాపురం రూరల్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మొగల్తూరు మండలంలోని కొత్తపాలెం గ్రామంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామ అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన ఆయన అనంతరం పార్టీ జెండాను, గత నాలుగేళ్ల కాలంలో గ్రామంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముందుగా కొత్తపాలెం గ్రామంలో రూ.82.50 లక్షల జల జీవన్ మిషన్ పథకం నిధులతో నిర్మించే తాగునీటి పైపులైన్లు, మైక్రో ఫిల్టర్ సంపు తదితర పనులకు ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కర్రి ఏసుబాబు, నిప్పులేటి సుభాష్ చంద్ర బోస్, లోకం నాని, పడవల సత్యనారాయణ, మోటుపల్లి రామభాస్కరరావు, తన్నీడి గిరి, కొత్తపల్లి బాబు, రేవు నారాయణమూర్తి, పాల రాంబాబు, వేగి బాబి తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సంక్షేమ పథకాలతో అక్కచెల్లెమ్మల జీవితాల్లో సంతోషం ఉండాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. మట్టపర్రు గ్రామంలో గురువారం మండల కన్వీనర్ పితాని చిన్నా అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలను ప్రదర్శించారు. సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిన్నూరు సొసైటీ ఛైర్మన్ డీటీడీసీ బాబు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మండల కన్వీనర్ పితాని చిన్నా, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, గ్రామకమిటీ అధ్యక్షుడు కొల్లాబత్తుల రవికుమార్, పెచ్చెట్టి ముత్యాలరావు, కుసుమె సుభాకర్

కవిటంలో...

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా కవిటం శెట్టిబలిజపేటలో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు ఇంటింటికీ పర్యటించి కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ సత్తి మురళీకృష్ణారెడ్డి, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, ఏఎంసీ డైరెక్టర్ మేడపాటి సత్యనారాయణరెడ్డి, ద్వారంపూడి రాము పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిక్సూచిగా నిలిచారని, మరింత సంక్షేమం కోసం సీఎం జగన్ పేదలకు కావల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన అన్నారు. గురువారం పెనుగొండ సచివాలయం-02లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండలసేవాదళ్ కన్వీనరు బాలం సత్తిరాజు, కన్వీనర్లు పలివెల శ్రీను, సాకా సుబ్రహ్మణ్యం, కాసాని శ్రీను, యువజన విభాగం కార్యదర్శి కొనుకు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర నాగబాబు,పార్టీ నాయకులు నేలపూడి లక్ష్మణరావు, మానుకొండ సునీల్ పాల్గొన్నారు.

వల్లూరులో...

ఆచంట మండలం వల్లూరు సచివాలయం 1లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి అందించినసంక్షేమాన్ని ఆచంట ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య వివరించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ నారిన బాలు, ఎంపీటీసీ యేడిద రామలక్ష్మీ, సచివాలయ కన్వీనరు ఏనుగుపల్లి వరప్రసాద్, కంబాల భాస్కరరావు, రాగల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం జగన్

పాలకొల్లు అర్బన్: ప్రతీ కుటుంబానికి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరూఅండగా నిలిచి మరలా జగనే సీఎం కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకోవాలని ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి అన్నారు. పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ కనకలక్ష్మి పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలకంటే అత్యధికంగా భగ్గేశ్వరంలో ఎక్కువ లబ్ధి ప్రజలకు అందిందన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీగా రూ.16,59,79,688, పరోక్ష లబ్ధిగా రూ.4,62,96, 555, అలాగే అభివృద్ధి పనులకు గాను రూ.1,67,97,215 వెరసి రూ.21,22,76,243 ప్రజలు లబ్ధి పొందారని వివరించారు. కార్యక్రమంలో జోగి శ్రీనివాసరావు, అందె మార్కెండేయులు, పెచ్చెట్టి కోటేశ్వరరావు, అందే అంకయ్య, పెచ్చెట్టి త్రిమూర్తులు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తండా ఇస్సాక్‌రాజు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఆరేపల్లి సింహాద్రి తదితరులు పాల్గొన్నరాఉ.

పాలకొల్లు పట్టణంలో

పేద, మధ్య తరగతి జీవితాలు మార్పు చెందాలంటే మళ్లీ సీఎంగా జగనే కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకోవాలని వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ చెప్పారు. పాలకొల్లు పట్టణం లోని 30, 31వార్డుల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగేళ్ల పరిపాలనా కాలంలో 30,31వార్డులకు రూ.25,06,00,659 లబ్ధి పొందారని వివరించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు యడ్ల సత్యనారాయణ, ధనాల శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, ఆలయాల చైర్మన్‌లు నంబూరి శ్రీగంగాపవన్, మామిడి వెంకటేశ్వరరావు (బాబు), జోగి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించాలని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి కోరారు. బూరుగుపల్లి గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గతంలో ఎన్నడూలేనంతగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, మండల సచివాలయ కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, బూరుగుపల్లి, కంచుస్తంభంపాలెం సర్పంచ్‌లు చెల్లింకుల లక్ష్మీ శ్రీనివాస్, ఆకుల సూర్యనారాయణ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు పెంటపాటి నూకరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు కడలి వెంకట సుబ్బలక్ష్మీ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

పెనుమంట్ర: అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగి అమలు జరగాలన్నా, రాష్ట్రాన్ని దేశంలో నంబర్ 1గా తీర్చిదిద్దాలన్నా అది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం బులిరెడ్డి అన్నారు. గురువారం నెగ్గిపూడి సచివాలయంలో సర్పంచ్ మామిడిశెట్టి ధనలక్ష్మి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బులిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నెగ్గిపూడి గ్రామంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూ.32.57 కోట్లు ఖర్చు చేసి, అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకే దక్కుతుందని తిరిగి ఆయనను గెలిపించుకోవడం ద్వారా జగన్‌ను మరోసారి సీఎం చేయాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ లక్ష్మి, ఉపసర్పంచ్ అల్లం బాలసాయి రెడ్డి, మండలపార్టీ మాజీ కన్వీనర్ సత్తి విష్ణుకుమార్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, మండల యూత్ నాయకులు కీర్తి కనకయ్య, గుత్తుల సాల్మన్‌దొర, పీతాని ధరణి, తదితరులు పాల్గొన్నారు.


పెనుమంట్ర: నెగ్గిపూడిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు


పెనుగొండ: సచివాలయం-02లో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన


పాలకొల్లు అర్బన్: భగ్గేశ్వరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి


యలమంచిలి: బూరుగుపల్లిలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

క్లుప్తంగా

ప్రజలకు అందుబాటులో ఉండాలి


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ శేషాద్రి

పాలకొల్లు సెంట్రల్: ప్రజలకు అందించే సేవలో సచివాలయ సెక్రటరీలు, వలంటీర్లు నిత్యం అందుబాటులో ఉండాలని మునిసిపల్ కమిషనర్ బిఆర్ఎస్ శేషాద్రి తెలిపారు. గురువారం పట్టణంలోని 1 నుంచి 8 వార్డు సచివాలయాలు సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషాద్రి మాట్లాడుతూ ప్రతీ సచివాలయం నుండి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రచారం చేసి క్రీడాకారులచే ధరఖాస్తులు చేయించాలన్నారు. వార్డుల్లో ఉన్న యువత క్రీడలపై ఆసక్తి ఉన్నవారు ముందుకు వచ్చి తమ పేర్లను, టీంను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ యాప్‌లను డౌన్లోడ్ చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. పట్టణంలో వసూళ్లు చేయాల్సిన యూజర్ చార్జీలు చాలా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. యూజర్ చార్జీలు వసూళ్లలో అలసత్వం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి


శివదేవునిచిక్కాలలో ప్రపంచ తెలుగు మహాసభల కరపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: వచ్చే ఏడాది జనవరి 5, 6,7 తేదీల్లో రాజమహేంద్రవరంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయాలని ఆంధ్ర సారస్వత పరిషత్, పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ కేవీ కృష్ణ వర్మ కోరారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులను కలిసి తెలుగు మహాసభల లక్ష్యాలను వివరించి, కరపత్రాలను అందజేశారు. గజల్ మాస్ట్రో డా.గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కవులు, రచయితలు, కళాకారులతో ఇష్టాగోష్ఠి నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ డా.కోలాటి చినపెద్దిరాజు, కార్యవర్గ సభ్యులు సోమంచి శ్రీనివాస శాస్త్రి, హెచ్‌ఎం పి.రాము, సహోపాధ్యాయులు గొర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న నరసాపురం ఆర్డీఓ అంబరీష్

నరసాపురం: అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని నరసాపురం ఆర్డీఓ ఎ.అంబరీష్ సూచించారు. గురువారం పట్టణంలోని వైఎన్ కళాశాలలో విద్యార్థులకు ఓటు నమోదు నమోదుపై నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ మన ఎన్నికల్లో దురదృష్టవశాత్తూ విద్యావంతులు కూడా ఓటు హక్కు సవ్యంగా వినియోగించుకోవడంలేదని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ఫాజిల్, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, వైఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం


ఆడుదాం ఆంధ్రా పై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. గురువారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయం, పంచాయతీ, మండల పరిధిలో క్రీడాకారులను గుర్తించి, వారి నందరినీ ఆడుదాం ఆంధ్రాలో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు.

గృహ నిర్మాణం వేగవంతం చేయాలి

నవరత్నాల్లో భాగంగా సొంత స్థలం పొందిన ప్రతిఒక్కరూ గృహనిర్మాణం వేగవంతం చేయాలని ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. గృహనిర్మాణం మండలంలోని అధికారులుతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, తహసీల్దారు ఎన్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస దొర, హౌసింగ్ డీఈ గోపాలరాజు, ఏఈ బొక్కా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ పాదయాత్ర


పెనుమంట్ర కనకదుర్గ ఆలయం నుంచి 4వ పాదయాత్ర ప్రారంభిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: పెనుమంట్రలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగుతున్న హిందూ ధర్మ రక్షణ ప్రచార పరిషత్ 4వవారం పాదయాత్ర గురువారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోస్తనీతీరం వెంబడి ఉన్న 5 శివాలయాల సందర్శన యాత్రను పెనుమంట్ర కనకదుర్గమ్మ ఆలయంనుంచి ఎస్.ఇల్లిందలపర్రులోని శ్రీఅగస్త్యేశ్వరస్వామివారి ఆలయం వరకు 5 కిలో మీటర్ల మేర సాగిన ఈ పాదయాత్ర పెనుమంట్రలోని ఇంద్రేశ్వరస్వామి, నత్తారామేశ్వరంలోని శ్రీరామలక్ష్మణ లింగేశ్వరస్వామి జుత్తిగలోని శ్రీసోమేశ్వరస్వామి, మల్లిపూడిలోని శ్రీఅగస్త్యేశ్వరస్వామి, ఎస్.ఇల్లిందలపర్రులోని సోమేశ్వర స్వామి, అగస్త్యేశ్వరస్వామి ఆలయాలు దర్శించుకుంటూ సాగింది. ఎస్.ఇల్లిందలపర్రులో ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి రాధా దంపతులు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలుకుతూ మధ్యాహ్నం భోజనాన్ని అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుడిమెట్ల బాలగంగాధర్‌రెడ్డి దంపతులు, జుత్తిగ సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ గుడిమెట్ల సాయిమురళీరెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘం ఛైర్మన్ కొవ్వూరి చిన్నారెడ్డి, యువజన నాయకులు కొవ్వూరి నాగమోహన్‌రెడ్డి, కర్రి ప్రభాకరరెడ్డి, తమనంపూడి అయ్యప్పరెడ్డి, గుడిమెట్ల యల్లారెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి


మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు వినతిపత్రం అందిస్తున్న కొడమంచిలి వాసులు

పెనుగొండ: కొడమంచిలి జక్కంశెట్టివారి పాలెంలో శెట్టి బలిజ కమ్యూనిటి భవన నిర్మాణానికి కృషి చేస్తామని మాజీమ ంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. గురువారం తూర్పుపాలెంలో జక్కంశెట్టి వారి పాలెంకు చెందిన శెట్టిబలిజలు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికనుగుణంగా కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏఎంసీ డైరెక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, పితాని గణపతి, జక్కంశెట్టి నాగ విష్ణు, బాలం నాగేశ్వరరావు, పెచ్చెట్టి అచ్యుతరావు, గుత్తుల సత్యనారాయణ, జక్కంశెట్టి శ్రీరాములు పాల్గొన్నారు.

వడలిలో రహదారి నిర్మాణం

వడలి పిట్టల వేమవరం రహదారిలోని కాలనీలో రహదారి నిర్మాణం త్వరలోనే ప్రారంభిస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు, గురువారం తూర్పుపాలెంలో కాలనీకి చెందిన మహిళలు కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. రహదారి, విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని, సత్వరం గృహ నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరావు, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు, బండారు ప్రసాద్, గుబ్బల వీరబ్రహ్మం, సాక సుబ్రహ్మణ్యం, నక్కా కృష్ణ, పూరిళ్ల శ్రీను, కొవ్వూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

6న ఐక్య క్రిస్మస్ వేడుకలు


మాజీమంత్రి శ్రీరంగనాథరాజును క్రిస్మస్ వేడుకకు ఆహ్వానిస్తున్న యూపీఏ నాయకులు

పోడూరు: ఐక్యక్రిస్మస్ వేడుకలను ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్నామని, కార్యక్రమానికి కచ్చితంగా హాజరుకావాలని గురువారం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్(యూపీఏ) నాయకులు తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. పోడూరులోని 'జీవము గల దేవుని ప్రార్థనా మందిరం'లో సాయంత్రం మండల స్థాయిలో ఐక్యక్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు యూపీఏ నాయకులు ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, మండల యూపీఏ అధ్యక్షులు జీఎస్.కుమార్, ఉపాధ్యక్షులు బీడీడీ ప్రసాద్, కార్యదర్శి ఎస్.ఏసేపురాజు, జాయింట్ సెక్రటరీ బి.ప్రకాష్‌రాజ్, ట్రెజరర్ వై.కిషన్‌కుమార్, జాయింట్ ట్రెజరర్ ఎస్.రాజబాబు, ఈసీ మెంబర్ సీహెచ్ ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

బాబు భవిష్యత్‌కు గ్యారెంటీ లేకే పవన్‌తో పొత్తు


విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

పాలకొల్లు అర్బన్: తన భవిష్యత్తుకి గ్యారంటీ లేకే జనసేన పార్టీతో పొత్తుపెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతున్న చంద్రబాబు ప్రజల భవిష్యత్తుకి ఏ విధంగా గ్యారెంటీ ఇస్తారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆదేశాల మేరకు పాలకొల్లు ఏఎంసీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 5 ఏళ్లు పాలన చేసి ప్రజలను నట్టేట ముంచారన్నారు. అందుకే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబుకి బుద్ధి చెప్పారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్ అంధకారమవుతుందని దుయ్యబట్టారు. పేదలకు సెంటు భూమి పంచని చంద్రబాబు, తన హయాంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని చంద్రబాబు కొత్త నాటకానికి తెరలేపుపూ ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ-భవిష్యత్‌గ్యారంటీ అని బూటకపు హామీలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు మాట్లాడుతూ రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మోసం చేశారన్నారు. దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు యడ్ల తాతాజీ మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను చంద్రబాబు మోసం చేశారన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు డీటీడీసీ బాబు, కొరగింజల శ్రీనివాసరావు, ఉనికెల శ్రీనివాస్, మండెల బుజ్జి, కోళ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏఎస్ఎన్ఎం కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి తెలిపారు. డిసెంబర్ 2 శనివారం కళాశాల ప్రాంగణంలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ డిగ్రీ బిఎస్సీ, పీజీ ఎంఎస్సీలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చదివి, 2020, 21,22,23 సంవత్సరాల్లో పాసైన విద్యార్థులు అర్హులన్నారు. క్యూ ఏ, క్యూ సీ, ప్రొడక్షన్ విభాగాలలో ఉద్యోగాలకు ఎస్ఆర్‌సీ పరిధిలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో పాల్గొనే విద్యార్థులు బయోడేటా, సర్టిఫికెట్లతో కళాశాలలో శనివారం ఉదయం 9.30 గంటలకు హాజరవ్వాలన్నారు. పూర్తి వివరాల కోసం కళాశాల జేకేసి కోఆర్డినేటర్ కె.భద్రాచలాన్ని సంప్రదించాలని కోరారు.

ప్రతి ఇంట్లో ఆడపిల్లలను బాగా చదివించాలి

పోడూరు: ప్రతిఇంట్లో ఆడపిల్లలను బాగా చదివించాలని ఎంపీడీఓ డి.సుహాసిని పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'భేటీ బచావో..భేటీ పఢావో' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ డి.సుహాసిని మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టనిద్దాం-ఆడపిల్లలను ఎదగనిద్దాం.. ఆడపిల్లలను చదివిద్దాం నినాదంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగకుండా మహిళాపోలీసులు, అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఐసీడీఎస్ ఏసీడీపీఓ నాగరత్నం మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల తల్లి, పుట్టబోయే బిడ్డలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. బాల్యవివాహాల వల్ల ఆడపిల్లలు చదువుకు దూరమవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కె.రాంబాబు, రైటర్ రమేష్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె.మోహనరాణి, పద్మావతి, తులసి పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

నరసాపురం రూరల్: ఖాతాదారులు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) శాఖల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ బ్యాంకు సిబ్బంది పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బ్యాంకు ఆవరణలో నిర్వహించిన ఖాతాదారుల అవగాహనా కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అంగర భాగ్యశ్రీ పాల్గొని మాట్లాడుతూ ప్రధానంగా బ్యాంకు ఖాతాదారులు మొబైల్ యాప్‌లను వినియోగించి ఆన్‌లైన్ సేవలను ఎలా పొందాలో? వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు సూపర్ వైజర్ ఎన్.శాంతి, అసిస్టెంట్ మేనేజన్ రజని, సిబ్బంది కొప్పినీడి సత్తిబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని దిగమర్రు గ్రామానికి చెందిన పాలపర్తి రమేష్ ఈ నెల 25న మృతి చెందారు. రమేష్‌కి ప్రభుత్వం వైఎస్సార్ బీమా సౌకర్యం కల్పించింది. దీంతో రమేష్‌కి మట్టి ఖర్చుల నిమిత్తం భార్య వాణికి రూ.10 వేల నగదును గురువారం సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఉపసర్పంచ్ కొండేటి మల్లికార్జునరావు, సంక్షేమ కార్యదర్శి లోకేష్ పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ


కొడమంచిలిలో దివ్యాంగ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: కొడమంచిలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులకు ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొరుసు రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు పి.రామకృష్ణ, ఉపాధ్యాయుడు దానేశ్వరరావు పాల్గొన్నారు.